బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

ఏరియా జీఎం దుర్గం రాంచందర్

కారుణ్య నియామక పత్రం అందుకున్న అభ్యర్థులతో ఏరియా జీఎం, అధికారులు

మణుగూరు టౌన్, జూలై 15: సింగరేణి ఉద్యోగం పొందిన అభ్యర్థులు బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో సింగరేణిలో పనిచేసి మెడికల్ ఇన్వాలిడేట్ అయిన నలుగురు కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం పత్రాలు అందజేసి మాట్లాడారు. అధికారులు శ్యాంసుందర్, సలగల రమేశ్, సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, గుర్తింపు సంఘం నాయకులు మేకల ఈశ్వర్, ప్రాతినిధ్య సంఘం నాయకులు షాబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ చరిత పాల్గొన్నారు.

'సీతారామ' డిజైన్ మార్చాలి

ఇల్లెందు రూరల్, జూలై 15: సీతారామ ప్రాజెక్ట్ డిజైన్‌ను మార్చి, ఇల్లెందు రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సోమవారం భద్రాచలం, ఇల్లెందు, పినపాక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చారు. గోదావరి నదీ జలాలను కృష్ణా నది ఆయకట్టు గ్యారెంటీ కోసం తీసుకెళ్లే ముందుగా ఇల్లెందు నియోజకవర్గ ప్రాంత సాగు నీటి అవసరాలు తీర్చాలని కోరారు. లేనట్లయితే ఇక్కడి రైతాంగం ప్రతిఘటిస్తుందని చెప్పారు. ఇక్కడి ప్రజలకు గోదావరి జలాలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. నాయకులు బంధం నాగయ్య, ఆలేటి కిరణ్, నూతలపాటి వెంకటేశ్వర్లు, బుర్ర వెంకన్న పాల్గొన్నారు.

రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, జూలై 15: భద్రాద్రి దివ్యక్షేత్రంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తుడు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాల పొదిగిన ప్రత్యేక తొడుగులను స్వామివారికి ధరింపజేశారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన,ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం పూజలు జరిపారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో కల్యాణం నిర్వహించారు.

జేఏసీ ఆధ్వర్యంలో పెన్షనర్ల నిరసన

భద్రాచలం, జూలై 15: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫ్లకార్డులు పట్టుకొని, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అనంతరం జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ బందు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు పెన్షనర్ల సమస్యలు తెలుపుతూ మెమోరాండం చీఫ్ సెక్రటరీకి అందజేయాలని కోరుతూ కలెక్టర్‌ను కోరుతూ సమర్పించారు.

ప్రమాదాల నివారణకే భద్రతా ధోరణి

ఇల్లెందు రూరల్, జూలై 15: సింగరేణిలో ప్రమాదాలను నివారించేందుకే భద్రతా ధోరణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ చెప్పారు. పాయన సోమవారం ఎంవీటీసీ ఆధ్వర్యంలో వివిధ గనులు, విభాగాల వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులతో మాట్లాడారు. సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడంలో భద్రతా ధోరణి కార్యక్రమం ఎంతో కీలకమని అన్నారు. ఎస్‌వో టు జీఎం మల్లారపు మల్లయ్య, అధికారులు శివప్రసాద్, మహేష్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో ప్రహరీక్లబ్ ఏర్పాటు

పాల్వంచ, జూలై 15 : పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులు, ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులను కలిపి సోమవారం ప్రహరీక్లబ్(కమిటీ)ను ఏర్పాటుచేశారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను నిరోధించడానికి ప్రభుత్వం అన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సంగతి విదితమే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రహరీక్లబ్ విద్యార్థులు డ్రగ్స్ బారినపడకుండా నిఘా పెట్టనున్నది. కార్యక్రమంలో హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత బానిసకావొద్దు

మాట్లాడుతున్న సీఐ రమేష్‌కుమార్

రామవరం, జూలై 15 : మత్తు పదార్థాలకు యువత ఎట్టిపరిస్థితుల్లోనూ బానిస కావొద్దని కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రంపూర్ పంచాయతీ తిలక్‌నగర్‌లో ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగిస్తే ఆరోగ్యం దెబ్బతిని మతిస్థిమితం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గుడుంబా తయారీదారులకు త్వరలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై ఎస్తేరు రాణి, కానిస్టేబుల్ బుచ్చిరాములు, వీరబాబు, వీరూ, శివ పాల్గొన్నారు.

'పర్యావరణ రక్షణ.. అందరి బాధ్యత'

పాల్వంచ, జూలై 15 : పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భద్ర, జాతీయ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి అన్నారు. పాల్వంచలోని హిల్ వ్యూ రిసార్ట్స్‌లో సోమవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. బరిగెల భూపేష్, ముత్యాల క్రాంతి నాయుడు, డాక్టర్ భద్ర, నిఖిల్ సాయి, రిజ్వాన్ మహ్మద్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ములకలపల్లి, జూలై 15: మండలంలోని కుమ్రం భీం గ్రామంలోని గిరిజనులకు నిత్యావసర సరుకులను 'హ్యాపీ టు హెల్ప్ యూ' ఫౌండేషన్ బాధ్యులు సోమవారం అందజేశారు. వినయ్, నవీన్, మతిన్, మంజర్, సుభాని, సాయి పాల్గొన్నారు.

గుండెపుడిలో సమస్యలు పరిష్కరించాలి

జూలూరుపాడు, జూలై 15 : మండలంలోని గుండెపుడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్యం పనులు పడకేశాయన్నారు. దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు వ్యాపించే అవకాశం ఉన్నందున గ్రామంలో వెంటనే పారిశుధ్యం పనులను చేపట్టాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సీపీఎం నాయకులు వల్లమల చందర్‌రావు, బానోత్ మధు, ధానయ్య, లక్ష్మ, యశ్వంత్, ధనమయ్య ఉన్నారు.

బొమ్మనపల్లి పాఠశాలలో వన మహోత్సవం

టేకులపల్లి, జూలై 15: మండలంలోని బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం వన మహోత్సవాన్ని కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎం.మంగీలాల్ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. హెచ్‌ఎం ఎంఎం.జ్యోతిరాణి, రాధ, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ వెంకటేష్‌నాయుడు, ఉపాధ్యాయులు అబ్బయ్య, భవిత, నీరజ, శారద, సురేష్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అంగన్'వేడి'

- ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల వద్ద ధర్నా
- సమస్యలు తీర్చాలని, డిమాండ్లు నెరవేర్చాలని అంగన్‌వాడీల వినతి

దమ్మపేట: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, ఇల్లెందు రూరల్‌లో.. మణుగూరు టౌన్‌లో..

దమ్మపేట, జూలై 15: సమస్యలను తీర్చాలని, డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీలు సోమవారం మండలంలోని గండుగులపల్లిలోగల ఎమ్మెల్యే జారె ఆదినారాయణ క్యాంప్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అర్జున్ మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణకు సంబంధించిన జీఓ నం.10 రద్దు చేయాలని, ఉద్యోగ విరమణ చేసినప్పుడు అంగన్‌వాడీ టీచర్‌కు రూ.2 లక్షలు, ఆయాకు రూ.లక్ష చొప్పున ఇస్తామన్న హామీని అమలు చేయాలని, ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటిని సాధించుకునేంత వరకు అంగన్‌వాడీలు ఆందోళనలు కొనసాగిస్తారని చెప్పారు. క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. నాయకులు రాధ, జయ, జ్యోతి, కృష్ణవేణి, లక్ష్మి, సూరమ్మ, శాంతి పాల్గొన్నారు. ధర్నాకు టీఎస్ యూటీఎఫ్ నాయకుడు రమేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, జూలై 15: ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంప్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం ఇచ్చారు. సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే చెప్పారు. నాయకులు ఈసం వెంకటమ్మ, అబ్దుల్ నబీ, తాళ్ళూరి కృష్ణ, ఆలేటి కిరణ్, రాంబాయి, ఫాతిమా, పాయం నర్సమ్మ, ధనమ్మ, కొమరం జయశ్రీ, ఆలేటి సంధ్య, సోమలక్ష్మి, అరుణ కుమారి, అలివేలు మంగ, దీప్తి, యాకమ్మ, ఈసం వెంకటమ్మ, తిరుమల, సుభద్ర, ఆంధ్రజ్యోతి, పద్మ, దయావతి, కమల, సుజాత, శ్రీలత, దేవమని, శారద, రమ పాల్గొన్నారు.

భద్రాచలంలో..

మణుగూరు టౌన్..

మణుగూరు టౌన్, జూలై 15: మ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జీవో 10ను రద్దు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచుతూ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క దృష్టికి సమస్యను తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ సింగరేణి రాష్ట్ర కమిటీ సభ్యుడు నెల్లూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, నాయకులు సత్రపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, అంగన్‌వాడీ నాయకురాలు హేమలత, కే సావిత్రి, హేమలత, అనసూర్య, భవానీ, ప్రమీల, సుజాత, నాగమణి, సావిత్రి, హెల్పర్స్ మల్లీశ్వరి, యశోద, రమణ, నాగమణి, సులోచన, లీల జమునిషా పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలం, జూలై 15: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ సిబ్బంది రోడ్డెక్కారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని భద్రాచలం నియోజకవర్గ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ముట్టడించారు. జోరు వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు జిలకర పద్మ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, వైవీ రామారావు, బండారు శరత్, అప్పారి రాము, చుక్కా మాధవరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు సావిత్రి, నాగశీల తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్‌లో..

కొత్తగూడెం అర్బన్, జూలై 15 : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు నష్టం కలిగించే జీవో నంబర్ 10ని రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నా చేశారు. కార్యక్రమంలో వీరన్న, సత్య, దొడ్డా రవి, రమేష్, పద్మ, కళావతి, రమ్య, భాను, శైలజ, అచ్చమ్మ, పద్మ, లక్ష్మి, సుజాత, వరలక్ష్మి, రత్నకుమారి, జుబేదా, నాగమణి, శశికళ, భాగ్యమ్మ, రమా పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

జూలూరుపాడు, జూలై 15 : మండల పరిధిలోని బేతాళపాడు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఏస్సై రాణాప్రతాప్ పట్టుకొని సదరు వ్యక్తిపై సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేతాళపాడుకు చెందిన కూరాకుల గోపయ్య తన ఇంటి వద్ద అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై రాణాప్రతాప్, హెడ్ కానిస్టేబుల్ దయానంద్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడడంతో గోపయ్యపై కేసు నమోదు చేసి రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు.

గుట్కా విక్రయదారులపై కేసు

జూలూరుపాడు, జూలై 15 : గుట్కాలను విక్రయిస్తున్న షాపు నిర్వాహకులిద్దరిపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. మండల కేంద్రంలో షాపులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యాపారులు గుట్కాలు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై బానోత్ రాణాప్రతాప్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు షాపుల్లో రూ.12,500 గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిరుద్యోగ సంఘం నాయకుల అరెస్ట్

చండ్రుగొండ, జూలై 15: నిరుద్యోగుల గొంతు నొక్కాలని ప్రభుత్వం చూస్తోందని లంబాడీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ గుగులోత్ మోహన్ నాయక్ ఆరోపించారు. నిరుద్యోగ సంఘం నాయకులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అక్కడ విలేకరులతో మోహన్ నాయక్ మాట్లాడుతూ... 'చలో సెక్రటేరియట్'కు గ్రామాల నుంచి బయలుదేరిన నిరుద్యోగ యువతను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారని చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోతే ప్రభుత్వానికి నిరుద్యోగులు బుద్ధి చెబుతారని అన్నారు. రాందాస్ నాయక్, సీతారాం నాయక్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు ఖండన

కరకగూడెం, జూలై 15: హైదరాబాద్‌లో తలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడిలో భాగంగా బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్‌ను పోలీసులు ముందస్తుగా రాత్రి అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య అన్నారు. సోమవారం ఆయన కరకగూడెంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం జాబ్ క్యాలెండర్స్‌ని, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్ 2,3 పోస్టులు పెంచాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

800 మెగావాట్ల ప్లాంట్‌ను పాల్వంచలోనే నెలకొల్పాలి

ఖమ్మం ఎంపీకి కొత్వాల వినతి

ఎంపీకి మొక్కను అందజేసి మాట్లాడుతున్న కొత్వాల

పాల్వంచ, జూలై 15 : విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అన్ని వసతులు ఉన్న పాల్వంచలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్‌ప్లాంట్‌ను నెలకొల్పాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఆదివారం పాల్వంచకు వచ్చిన సందర్భంగా కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ బృందం ఎంపీని కలిసి విజ్ఞప్తి చేశారు. పాల్వంచలో కర్మాగారం నిర్మాణానికి నీరు, బొగ్గు, అనువైన 500 ఎకరాల స్థలం, రైల్వే ట్రాక్, యాష్ పాండ్ లాంటి సౌకర్యాలు ఉన్నాయని, తద్వారా నిరుద్యోగ సమస్య నివారణ, ఉపాధి కల్పనకు అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కిషోర్, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, సీతారాంరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గిరిజనుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏపీవో

భద్రాచలం, జూలై 15: ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ పీవో బీ రాహుల్ అధికారిక కార్యక్రమాలపై వెళ్లడంతో అందుబాటులో లేనందున వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి వచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తూ, మిగతా వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, యస్టీసీ ట్రైబల్ వెల్ఫేర్ రవీంద్రనాథ్, ఈఈ తానాజీ, ఏసీఎంఓ రమణయ్య, ఇతర యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల గడువును పొడిగించాలి

భద్రాచలం, జూలై 15: గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీల గడువును మరో మూడు రోజులు పొడిగించాలని, ఎడిట్ ఆప్షన్ సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యుడు మునిగడప రామాచారి జిల్లా గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు పి మణెమ్మను కోరారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. డీడీ మణెమ్మను కలిసి పలు ప్రాతినిధ్యాలు సమర్పించామని వారు తెలిపారు. సూపర్ న్యూమరి ఉపాధ్యాయులను కన్వర్ట్ ఆశ్రమ పాఠశాలలో సర్దుబాటు చేయాలని తెలిపామని, ఈవిషయంపై డీడీ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఇల్లెందు, జూలై 15: స్థానిక మెయిన్ రోడ్డు ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో నిర్మించిన కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆ పాఠశాల అభివృద్ధికి ఇవ్వాలని కోరుతూ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ యాదాద్రికి వినతిపత్రం ఇచ్చారు. కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయంలో 40 శాతాన్ని పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తూ మున్సిపల్ పాలకవర్గం తీర్మానించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ అమలు కావడం లేదని చెప్పారు. పాఠశాలలో స్కావెంజర్ లేకపోవడంతో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని, బిల్డింగ్‌కు మరమ్మతులు అవసరమని చెప్పారు. బయ్యా అభిమన్యు, గణేష్, గంగాధర్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ మాట.. అంగన్‌వాడి బాట

టేకులపల్లి: ర్యాలీలో సీడీపీవో తార, చండ్రుగొండ: మాట్లాడుతున్న సీడీపీవో నిర్మలాజ్యోతి, అన్నపురెడ్డిపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

అశ్వారావుపేట టౌన్, జూలై 15: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు 'అమ్మ మాట.. అంగన్‌వాడి బాట' పేరుతో వారోత్సవాన్ని చేపట్టింది. ఇది ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతుంది. మండలంలో ఈ కార్యక్రమాన్ని సీడీపీవో రోజారాణి సోమవారం ప్రారంభించారు.

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్, జూలై 15: మండలంలోని జమ్మిగూడెం గ్రామంలో 'అమ్మ బాట.. అంగన్‌వాడీ బాట'ను సీడీపీవో రోజారాణి ప్రారంభించారు. సూపర్ వైజర్లు పద్మావతి, వరలక్ష్మి, టీచర్ నర్సమ్మ పాల్గొన్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, జూలై 15: మండలంలోని తిప్పనపల్లి-2 అంగన్‌వాడి కేంద్రంలో 'అమ్మ మాట.. అంగన్‌వాడి బాట'ను సీడీపీవో నిర్మలాజ్యోతి నిర్వహించారు. కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు లంకా విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శివ, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సుజాత, రాణి తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, జూలై 15: టేకులపల్లిలో 'అమ్మ మాట.. అంగన్‌వాడి బాట' ర్యాలీని సీడీపీవో కెఎం.తార నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్స్ పి.రమాదేవి, ఎం.నాగమణి, సూపర్‌వైజర్లు అనురాధ, కె.సక్కుబాయి, లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, జూలై 15: మండలంలోని వివిధ గ్రామాల్లో 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట' ర్యాలీలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గంగాజలం, అరుణ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ రికవరీని తక్షణమే రద్దు చేయాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, జూలై 15: ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధుల ఆసరా పింఛన్ సొమ్ములను రికవరీ చేయడం సిగ్గుచేటని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెట్టే చర్యలు చేపడుతున్నదన్నారు. చేతనైతే సాయం చేయాలని కానీ ఇలా రికవరీలు పేరుతో అడ్డగోలు నిర్ణయాలు తీసుకొని వృద్ధులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వృద్ధులు తీసుకున్న పింఛన్ రికవరీని నిలుపుదల చేయడం కాదని, పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్ రికవరీని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కేసీఆర్‌కు వృద్ధులు ధన్యవాదాలు తెలిపారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డులు అందజేత

ఇల్లెందు రూరల్, జూలై 15: న్యాయవాదులకు హెల్త్ కార్డులను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికారెడ్డి సోమవారం ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. న్యాయవాదుల కుటుంబాలకు రూ.2 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఉంటుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తీక్, కోశాధికారి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీరీల ఊరేగింపు

పీరీలను ఊరేగింపు నిర్వహిస్తున్న ముస్లింలు

పాల్వంచ, జూలై 15: పాల్వంచ పట్టణంలో సోమవారం పీరీల ఊరేగింపు నిర్వహించారు. గాంధీనగర్‌కు చెందిన ఎండీ మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో మొహరం వేడుకలు జరుగుతున్నాయి. అంబేద్కర్ సెంటర్‌లోని గాంధీనగర్ నుంచి పట్టణాల్లోని కేఎస్‌పీ రోడ్డు మీదుగా అన్ని వీధుల్లో పీరీలను ఊరేగింపు చేశారు. కార్యక్రమంల